

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 177 జీలు : 4 వెల: రూ : 2 మంగళవారం, 3 సెప్టెంబర్ 2024

# రాష్ట్రంలో భారీ వర్షాలు..

## రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి



సూర్యాపేట, అగ్రనేత న్యూస్ : రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణమే కేంద్రం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని కోరామని పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు. ఖమ్మం జిల్లాకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. సూర్యాపేట జిల్లాలో కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ముఖ్యమంత్రి ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రసా- ధయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు సీఎం తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం ప్రకటించారు. సూర్యాపేట కలెక్టర్‌కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలి. రాజకీయాలకు ఇది సమయం కాదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉద్యోగ నియామకాల్లో వేగం పెంచిన టీజీపీఎస్సీ..

## చకచకా పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 2: తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే పలు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లు జారీకాగా.. వాటికి సంబంధించిన నియామక ప్రక్రియను టీజీపీఎస్సీ వేగవంతం చేసింది. గతంలో జారీచేసిన నోటిఫికేషన్ల రాత పరీక్షలను నిర్వహించడంతో పాటు ఫలితాలను కూడా వెల్లడిస్తోంది. కొత్త కమిషన్ ఏర్పాటైన 6 నెలల వ్యవధిలోనే దాదాపు 13 నోటిఫికేషన్లకు సంబంధించిన తుది ఫలితాలు వెల్లడించింది. 2022లో ప్రకటించిన నోటిఫికేషన్లకు ఇంకా పరీక్షలు నిర్వహించలేదని గుర్తించి, వాటిల్లో కొన్నటింటికి ఇటీవల కొన్ని రాతపరీక్షలు పూర్తిచేసింది. మిగతావాటికి రాతపరీక్షల షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబరులోగా గ్రూప్-1, 2, 3 మినహా మిగతా ఉద్యోగ నోటిఫికేషన్ల ఫలితాలు ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కోర్టు కేసుల్లో ఇరుక్కుపోయిన పోస్టులను పరిష్కరించి ఆయా పోస్టులకు మోక్షం ప్రసాధిస్తుంది. 2017లో జారీ అయిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టీ)ల పోస్టుల ఇన్‌సర్వీసు అభ్యర్థులకు వెయిటేజీ మా- ర్కుల విషయంలో న్యాయవివాదాలు తలెత్తగా.. దాదాపు ఏడేళ్ల తరువాత పరిష్కరించి తాజాగా ఫలితాలు వెలువరించారు. గురుకులాల్లో పీఈటీ పోస్టులకు 2017లో జారీఅయిన నోటిఫికేషన్‌పై విద్యార్హతల విషయంలో వివాదాలు తలెత్తగా హైకోర్టు అర్హతలపై తీర్పు వెలువరించింది. డిప్లొమా చదివిన అభ్యర్థులు 5వ తరగతికి, డిప్లొమా, డిగ్రీ అభ్యర్థులు 6 నుంచి 8 తరగతుల వరకు, డిగ్రీ అభ్యర్థులు 9, 10 తరగతులకు బోధించాలని తీర్పులో వెల్లడించింది. 9, 10 తరగతులకు పీడీ స్కూల్స్ పోస్టులు ఉన్నాయి. అయితే 5వ తరగతి కోసం ప్రత్యేకమైన గురుకులాలు లేవు. దీంతో పీఈటీలు 6-8 తరగతి వరకు బోధించాలని, ఈ పోస్టులకు డిప్లొమా, డిగ్రీ అభ్యర్థులు అర్హులని నిర్ణయించింది. సమస్య పరిష్కారం కావడంతో 594 పోస్టులకు తుది ఫలితాలు వచ్చాయి. అలాగే 8,180 గ్రూప్-4 సర్వీసు ఉద్యోగాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాల కూడా పూర్తి చేశారు. జూన్ 20 నుంచి ఆగస్టు 21 వరకు రెండు నెలల పాటు పరిశీలన కొనసాగింది. మిగిలిపోయిన వారికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేంద్రాల్లో శనివారంతో ఈ ప్రక్రియ పూర్తి చేశారు. పరిశీలన పూర్తయిన అభ్యర్థులు ఆప్షన్ల నమోదు తర్వాత త్వరలోనే తుది నియామకాలు చేపట్టాలని టీజీపీఎస్సీ భావిస్తోంది. ఇక గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరులో జరగనున్నాయి. గ్రూప్-2, 3 పోస్టుల రాత పరీక్షల తేదీలు కూడా వచ్చాయి. అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్, ఆగస్టు 7, 8న గ్రూప్-2, నవంబర్ 17, 18న గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయి. టీజీపీఎస్సీ పరిధిలో అసిస్టెంట్ ఇంజినీరింగ్, భూగర్భజలశాఖలో నాన్ గెజిటెడ్ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, డీఏవో పోస్టులకు సంబంధించి తుది ప్రక్రియ కొనసాగుతోంది. త్వరలోనే వీటిని కూడా పూర్తి చేయనున్నారు.

# ప్రభుత్వ ఖజానాకు భారీగా జీఎస్టీ సొమ్ము..



భారతదేశ వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా వచ్చి చేరాయి. ఆగస్టు నెలలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం పెరిగింది. ఈ కాలంలో ప్రభుత్వం రూ.1.75 లక్షల కోట్లు సమీకరించింది. గతేడాది ఇదే కాలంలో ప్రభుత్వ జీఎస్టీ వసూళ్లు రూ.1.59 లక్షల కోట్లు. అయితే గత నెలతో పోలిస్తే వసూళ్లు తగ్గుముఖం పట్టాయి. జూలై 2024లో జీఎస్టీ రూపంలో ప్రభుత్వ ఖజానాకు రూ.1.82 లక్షల కోట్లు వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. భారత ప్రభుత్వం ఈ గణాంకాలను ఈరోజు సెప్టెంబర్ 1న విడుదల చేసింది. ఏడాది తొలి ఐదు నెలల్లో జీఎస్టీ వసూళ్లు 10.1 శాతం పెరిగి రూ.9.14 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ ఆదాయం 9.2 శాతం పెరిగి రూ.1.25 లక్షల కోట్లకు చేరుకోగా, గతేడాది గణాంకాలతో పోలిస్తే ఈ నెలలో దిగుమతుల ఆదాయం 12.1 శాతం పెరిగి రూ.49,976 కోట్లకు చేరుకుందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ (%జదీ×జ%) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ఆగస్టు నెలలో రూ.24,460 కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ చేసినట్లు, ఇది వార్షిక ప్రాతిపదికన 38 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సం- ర్దుబాటు చేసిన తర్వాత నికర దేశీయ ఆదాయం కేవలం 4.9 శాతం పెరిగి రూ. 1.11 లక్షల కోట్లకు చేరుకోగా, ఐజీఎస్‌టీ ఆదాయం 11.2 శాతం పెరిగింది. రీఫండ్ సర్దుబాటు తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ. 1.5 లక్షల కోట్లుగా ఉంది. గత నెలలో ఇది 6.5 శాతం పెరిగింది

# ప్రయాణంలో నూతన అధ్యాయం.



## వరల్డ్ క్లాస్ ప్రమాణాలతో వందే భారత్ స్లీపర్ రైలు

అగ్రనేత న్యూస్ : రైలు ప్రయాణంలో నూతన అధ్యాయం ప్రారంభం కానుంది.. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు త్వరలోనే పట్టాలెక్కనుంది.. వందే భారత్ స్లీపర్ రైలు అధునాతన సాంకేతికత, సౌకర్యాల మేళవింపుతో రైలు ప్రయాణానికి సరి కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతుంది. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది భారతదేశంలో మొట్టమొదటిసారిగా, ఈ రైలు జతను ఫంక్షనల్ ఎక్సలెన్స్‌తో సౌందర్య ఆకర్షణను మిళితం చేసేలా సూక్ష్మంగా రూపొందించారు. రైలులో ఉపయోగించిన అన్ని పదార్థాలు, భాగాలు అత్యధిక అగ్నినిరోధక భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి. ప్రపంచ స్థాయి సౌకర్యాలు, ఉన్నతమైన ఇంటీరియర్స్‌తో రూపొందించిన వందే భారత్ స్లీపర్ రైలు భారతదేశం రైలు సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఇది యూరోపియన్ స్థాయి ప్రమాణాలతో సమానంగా ప్రయాణీకులకు అనుభవాన్ని అందిస్తుంది. భారతదేశంలో సుదూర రైలు ప్రయాణాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి అనుగుణంగా రూపొందించారు. ఈ విభాగంలో సౌకర్యం, భద్రత, సామర్థ్యం కోసం నూతన ప్రమాణాలను నెలకొల్పారు.. వందే భారత్ స్లీపర్ రైలు ప్రపంచ స్థాయి ఫీచర్లను కలిగి ఉంది.

# ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహోమ్మాయి దేవాలయంలో ప్రతేక పూజలు,అన్న ప్రసాద వితరణ







ఉప్పల్, సెప్టెంబర్ 2( అగ్రనేత ):ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహోమ్మాయి దేవాలయంలో శ్రావణ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహోమ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ మరియు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,రాజు గొపాల్ చారి,పల్లెర్ల గోపి, చోల్లేటి బ్రహ్మ చారి, శ్రీనివాస్, శ్రీధర్, గౌతమ్,శామిర్ పేట హనుమంతు రెడ్డి, మందుముల అంజిరెడ్డి, గుజ్జల నర్సింహా రెడ్డి, మమిడ్ల బాల్ రాజు, సురేష్,నర్సింహా చారి,మహేష్ చారి, ప్రకాశ్, గడ్డం పాపి రెడ్డి, అనిల్ రెడ్డి,రాం ప్రకాష్,రాజు,తురయి దాస్, మహేష్, రమేష్ చారి, గుముడెల్లి క్రిష్ణ, సంతోష్, సాయి, నర్సింగ్ రావు, మల్లేశ్, సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్,ముదిగొండ రావి, అంజిరెడ్డి, కృష్ణ, చారి, శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ, మొహన్, క్రిష్ణ రెడ్డి, పసుపు నెటి రమేష్, పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్, సాయిరాం,సంతోష్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# టీ జీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**-నియోజకవర్గంలోని పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరిన ఎమ్మెల్యే**

**-ఉప్పల్ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తాను : టి జి ఐ సి చైర్మన్**

ఉప్పల్, సెప్టెంబర్ 2 ( అగ్రనేత ): తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గానికి చెందిన ఇండస్ట్రియల్ ఏరియాలో నెలకొన్న సమస్యల గురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన నిర్మల జగ్గారెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఉప్పల్ ,చర్లపల్లి , నాచారం మల్లాపూర్ , కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియాలో త్వరలోనే పర్యటిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ విద్యుత్ ఉద్యోగుల సేవలను సీఎం మెచ్చడంపై హర్షం వ్యక్తం చేసిన పరమేశ్వర్ రెడ్డి






ఉప్పల్, సెప్టెంబర్ 2( అగ్రనేత ): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో రెప్పపాటు కూడా అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అవుతుంది. ఉప్పల్ నియోజకవర్గం, ఉప్పల్ లోని కల్యాణపురి ఫీడర్ లో కుండపోత వర్షంలోనూ ప్రాణాలకు తెగించి విద్యుత్ ఉద్యోగులు పని చేసిన తీరును సీఎం రేవంత్ రెడ్డి మెచ్చారు. ఇదే తరహాలో సేవలు అందిస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు.

# బీసీ సెల్ అధ్యక్షునిగా రాజ గొల్ల రమేష్ యాదవ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన చందు వరుణ్ యాదవ్

**-వైయస్ జగన్ కు అభినందనలు తెలిపిన మల్కాజిగిరి జిల్లా తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం యూత్ కన్వీనర్ చందు వరుణ్ యాదవ్**

హైదరాబాద్, సెప్టెంబర్ 2( అగ్రనేత ): వైయస్సార్ సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ అధ్యక్షులుగా ఎమ్మెల్సీ రాజగొల్ల రమేష్ యాదవ్ ను నియమించడం పట్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కన్వీనర్ చందు వరుణ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. యాదవులకు సముచిత స్థానం కల్పించిన జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనిని పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో యాదవులకు అన్ని పోస్టులలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీలకు, యాదవులకు స్థానం కల్పిస్తున్నందుకు



అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం కూడా యాదవులకు ప్రాధాన్యత నివ్వాలని చందు వరుణ్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# ఆర్యవైశ్యుల పూజా కార్యక్రమానికి హాజరైన పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 2( అగ్రనేత ): ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొలాల అమావాస్య కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ లోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. సంఘం ప్రతినిధులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు బిక్కుమళ్ల సుధాకర్ , బిక్కుమళ్ల అంజయ్య గుప్తా ,బిక్కుమళ్ల దయాకర్ ,పాలడుగు లక్ష్మణ్ ,విశ్వనాధం ,కాసం చంద్రాయ్య పాలడుగు సంపత్ ,డచా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాం ఆత్మీయ సన్మానానికి భారీ ర్యాలీ



**- ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ టెంపుల్ నుండి త్యాగరాయ గాన సభ వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు సన్నహాలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 2( అగ్రనేత ): శాసనమండలి సభ్యుడిగా నియమితులైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆత్మీయ సన్మాన సభకు ఆయన అనుచరులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీకి సలహాలు చేస్తున్నారు. ఈనెల 4వ తేదీన ట్యాంక్ బండ్ కట్టమైసమ్మ టెంపుల్ నుంచి అశోక్ నగర్ గాంధీనగర్ ఆర్టీసీ క్రాస్ రోడ్ చిక్కడపల్లి మీదుగా త్యాగరాయ గాన సభ వరకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు చిహ్నామైన బోనాలు బతుకమ్మ పోతురాజు రవంటే కార్యక్రమాలతో ర్యాలీని చేపట్టనున్నారు. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ ఆత్మీయ సన్మాన సభకు తెలంగాణవాదులు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ జన సమితి నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సమితి గ్రేటర్ హైదరాబాద్ నాయకులు బట్టల రామచందర్ ,ఎస్ యశ్వంత్ కుమార్ ,జైపాల్ రెడ్డి, సురేష్ కుమార్ ,లక్ష్మణ్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, అజయ్ గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయంలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు, అన్నదాన వితరణ






**-ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో**

ఉప్పల్, సెప్టెంబర్ 2( అగ్రనేత ): ఉప్పల్ నల్లపోచమ్మ ఆలయంలో పొలాల అమావాస్య వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొలాల అమావాస్య సందర్భంగా ఉప్పల్ నల్లపోచమ్మ సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి ఆర్యవైశ్య బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బిక్కుమల్ల సుధాకర్ గుప్త, ప్రధాన కార్యదర్శి నూకల ప్రభాకర్ గుప్త, సంఘం సభ్యులు దిక్కుమల్ల రమేష్ గుప్తా, బిక్కుమల్ల అంజయ్య గుప్త , బిక్కుమల్ల రవి గుప్తా ,రేణిగుంట్ల కిరణ్ కుమార్ గుప్త , బిక్కుమల్ల సంతోష్ గుప్తా , బిక్కు మల్ల దయాకర్ గుప్తా , బెజవాడ చంద్ర ప్రకాష్ గుప్త , పెద్ది రమేష్ గుప్తా , మనసాని హరిప్రసాద్ గుప్తా , కాసం సంతోష్ గుప్తా, గౌరీశెట్టి శ్రీనివాస్ గుప్త , తేనుకుంట్ల ప్రవీణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# టీ పీసీసీ లేబర్ సెల్ వైస్ చైర్మన్ వి.ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి







నాచారం, సెప్టెంబర్ 2( అగ్రనేత ): మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నాచారం డివిజన్ చౌరస్తా రోడ్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు టీపిసిసి లెబర్ సెల్ వైస్ చైర్మన్, మేడ్చల్ జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు వి. ఎస్. ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం విఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంటు, ఇందిరమ్ ఇండ్లు, పావలా వడ్డీ రుణాలు.. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన దివంగత నేత.. వైఎస్సార్ సేవలు ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కోంపల్లి బాలరాజు, జి.క్రిష్ణా రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ముసులి శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు చర్లపల్లి యాదగిరి, అజీమ్, రామ్ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు డివిజన్ అధ్యక్షురాలు ఉమ, సుష్మత, భారతమ్మ, ఎల్లోబాయ్, రజియా, యూత్ కాంగ్రెస్ నాయకులు సునీల్ రెడ్డి, రేవంత్, జహపర్, చారి, శ్రీనివాస్ రెడ్డి, ఫిరోజ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# నాచారం లో ఘనంగా దివంగత

## ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

నాచారం, సెప్టెంబర్ 2( అగ్రనేత ): వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నాచారం లో ని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఉప్పల్



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిర-స్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్, నాచారం మహంకాళి దేవస్థానం ఛైర్మెన్ క్రిష్ణ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి ,కొంపల్లి బాలరాజ్ ,రామ్ రెడ్డి



,మెతుకు శ్రీనివాస్ రెడ్డి ,నూతులకంటి రాజు ,సంతోష్ రెడ్డి ,డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఉమా ,నెమలి సునీల్ రెడ్డి ,నర్సింగ్ రావు ,ఏళ్ళు బాయి ,భారతమ్మ ,రేవంత్ ,నల్లవెలి మహేష్ ముదిరాజ్ ,సేవాదళ్ వెంకటేష్ ,ఎడ్ల అంజయ్య ,శ్రీమంత్ గౌడ్ ,అజీమ్ ,ఫిరోజ్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# శిధిలావస్థ ఇళ్లలో వున్న కుటుంబాలను"


## పునరావాస కేంద్రాలకు (పాఠశాలలకు) తరలింపు



ఆర్మూర్ సెప్టెంబర్ 02, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ : భారీ వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తం చేసి శిధిలావస్థలో నివాసం ఉంటున్న ఖానాపూర్, గ్రామంలో 2 కుటుంబాలు, కోమనపల్లి గ్రామంలో 2 కుటుంబాలను ముందుజాగ్రత్తగా పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది, భారీ వర్షాల వల్ల గ్రామస్తులు అప్రమత్తంగా వుండాలని గ్రామస్తులకు సూచించడం జరిగింది కార్యక్రమంలో కోమంపల్లి జి పి సెక్రటరీ నవీన్, వైద్య సిబ్బంది, కారోబార్ మరియు కానాపూర్ జిపి సెక్రటరీ రాహుల్, కరోబార్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు

# దళిత సంక్షేమ సంఘం నకిరేకల్

## నియోజకవర్గ అధ్యక్షునిగా రవీందర్ ఎన్నిక



అగ్రనేత ప్రతినిధి రామన్నపేట : తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షునిగా మండలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన కక్కిరేణి రవీందర్ నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల పరమేష్ నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన రవీందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# ఈనెల 6న గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం

**అగ్రనేత న్యూస్ :** గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో నిర్వహించాలని సొసైటీ కార్యవర్గం నిర్ణయించింది. తమ సొసైటీకి



ప్రభుత్వం స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశంలో నిర్ణయించడం జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం 2008లో ఈ సొసైటీ ఏర్పడిందని, దాదాపు 1400 మంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని, చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని కోరుతూ



ముఖ్యమంత్రికి, మంత్రులకు పలు మార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని చెప్పారు. ఈ నెల 6వ తేదీన జరిగే సొసైటీ జనరల్ బాడీ మీటింగ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కీలకమైన ఈ

# రక్షిత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**-యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధల నాగరాజు**

ఆర్మూర్ సెప్టెంబర్ 02, అగ్రనేత ప్రతినిధి లిక్కి: సావన్ కుమార్ నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్లో రుద్రూర్లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం రోజున అనుమానస్పద స్థితిలో హాస్టల్ బాత్రూంలో రక్షిత చనిపోవడం జరిగింది రక్షిత మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు బాత్రూంలో అమ్మాయి ఎలా సూసైడ్ చేసుకుంటుంది అమ్మాయి సూసైడ్ చేసుకునే ముందే సీసీ కెమెరాలు ఎందుకు పనిచేయడం లేదు అమ్మాయి కుటుంబ సభ్యులు రాకముందే అక్కడి నుండి మృతదేహాన్ని హాస్పిటల్ కి తరలించారు స్థానిక పోలీసులు ఆధ్యాపకుల కలిసి లోపాకారి ఒప్పందానికి వచ్చినట్లు మాకు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అలాగే ఈ కేస్ ని లోకల్ పోలీసులకు కాకుండా స్పెషల్ బ్రాంచ్ నుండి కేస్ టేక్ అప్ చేయాలని రక్షిత మృతికి కారకులైన వారు ఎవరైనా సరే ఎంత పెద్ద వారైనా సరే చట్టపరమైన చర్య తీసుకోవాలని అమ్మాయి కుటుంబానికి 50. లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అమ్మాయి కుటుంబాన్ని ఆదుకోవాలని లేనియెడల యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో



యుఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షులు అభిషేక్. సాయి. హర్ష. కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం




సదాశివపేట అగ్రనేత న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట శాంతి కమిటీ సమావేశం నిర్వహించడంజరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల కలెక్టర్ వల్లూరి క్రాంతి జిల్లా ఎస్పీ రూపేష్ అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ అడిషనల్ ఎస్పీ రంగనాథ్ డిఆర్ఓ తదితరులు పాల్గొన్నారు. ఈ యొక్క శాంతి కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణుగోపాల్ మాట్లాడుతూ, వినాయక చవితి మరియు మీలానుద్ నబి పండుగ గురించి నిర్వహిస్తున్న ఈ పీస్ కమిటీ హిందూ ముస్లింల సమైక్యతకు నిదర్శనమని గంగా జమున తహెబ్ కు ఆదర్శమని గణేష్ మండపాల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ యొక్క గణేష్ నవరాత్రులను శాంతి సామరస్యాలతో మరియు నిమజ్జనం రోజున ఏ లాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా మరియు సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్లను నమ్మకుండా శాంతి సామ్యరసాలతో గణేష్ నవరాత్రులను మరియు మీలాదునాబ్ ను నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమానికి శాంతి కమిటీ సభ్యులు పటాన్చెరువు మరియు జహీరాబాద్ నారాయణఖేడ్ సంగారెడ్డి నుంచి పాల్గొన్నారు

# కలెక్టరేట్ ముందు ఆటో కార్మికుల ధర్నా.



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మున్సిపాలిటీలో డంపు యార్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు చెత్త సేకరించిన ఆటో కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపాలిటీలో డంప్యాడు లేకుండా చెత్తను ఎలా సేకరిస్తారని ప్రశ్నించారు. చెత్త వేయడానికి డంపు యాడు సరైన దగ్గరలో ఉండాలని ఆటో కార్మికులు మున్సిపాలిటీలో ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి వారికి ఇబ్బందికరంగా మారిందని ఆయన తెలిపారు. సంగారెడ్డి శివారులో డంపు యార్డు లేకపోవడం ఆటోలకు ఇచ్చేటటువంటి చార్జీలను తగ్గించి ఆటోలను దూర ప్రాంతాలలో వేసి రమ్మని తోలడం మున్సిపాలిటీలకు ఆటో వాళ్లకు ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు కూడా డంపు యాడ్ కోసం మాట్లాడామని ఇప్పుడు కూడా డంప్యాడ్ కోసం ఎన్ని చర్చలు జరిపిన డంపు యార్డును నిర్ణయించలేకపోతున్నారని ఆయన తెలిపారు. ఇకనైనా డంపు యార్డ్ కోసం స్థలాన్ని సేకరించి ఇవ్వాలని ఆటో కార్మికులు తెలిపారు. అలాగే అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు డంపు యార్డ్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆమె ఇచ్చారు.

# పార్లమెంట్ హౌస్ విజిట్ చేసిన - మెదక్ పార్లమెంట్ కాన్స్టెన్సీ,



సదాశివపేట అగ్రనేత న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం జహీరాబాద్ పార్లమెంట్ కాన్స్టెన్సీ కాంటెస్టెడ్ ఎంపీలు న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, జి సాయ గౌడ్ న్యూఢిల్లీ, పార్లమెంట్ హౌస్ లో లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా గారి దృష్టికి ప్రజాస్వామానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య విలువలు తెలవకుండా, స్వాతంత్ర సమ-రయోధుల విలువలు తెలియకుండా వ్యవహరిస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ అధికారుల పనితీరు గురించి మరియు స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటకు ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ కు నిధుల కేటాయింపు గురించి చర్చించుటకు అధికారికంగా పార్లమెంట్ హౌస్ ను తెలంగాణ రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం విజిట్ చేయడం జరిగింది.

# సీఐ లను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు




గూడూరు, అగ్రనేత : గూడూరు రెండో పట్టణ,రూరల్ పోలీస్ స్టేషన్లకు నూతనంగా భాద్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు,కిషోర్ గూడూరు రూరల్ సిఐ కిషోర్ కుమార్ లను అదే విధంగా ఎస్సై లను గూడూరు పట్టణ అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.సీఐ,ఎస్సై లను కలిసిన వారిలో బిజెపి యువ నాయకులు కే దయాకర్, ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, టౌన్ ఉపాధ్యక్షులు.. ఐ సురేష్ బాబు, బల్లి ప్రభాకర్ రావు, మదిరి సునీల్ కుమార్, దాసరి ఆనంద్, పట్టణ ఓబిసి అధ్యక్షులు.. కటికలు సురేష్, ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, ఓబిసి ప్రధాన కార్యదర్శి శివ, నగర్ యువమోర్చా అట్లా దిలీప్ కుమార్ లున్నారు.

# శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మేరు సంఘం అధ్యక్షుడు శీలంకోటి రవికుమార్





శంకర్‌పల్లి అగ్రనేత న్యూస్: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి సోమవారం మండల మేరు సంఘం అధ్యక్షుడు శీలం కోటి రవికుమార్, అరుణ దంపతులు స్వామివారికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆంజనేయ స్వామి అభిషేకం, నవగ్రహాల పూజ, శివలింగానికి రుద్రభిషేకం, అమ్మవారికి ఒడి బియ్యం, కులమేరు దైవము శ్రీ శంకర దాసమయ్య అభిషేకం, భజన మండలి చే భజన కార్యక్రమాలు జరిగాయి. ఆలయ పురోహితులు నాగరాజు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. అనంతరం భక్తులకు రవికుమార్ అన్నదానం ఏర్పాటు చేశారు. వివిధ పార్టీల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సోమవతి అమావాస్య వేడుకలు.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి మండలం పసల్వాదిలోని శ్రీ శ్రీ జ్యోతిర్వాస్తువిద్యాపీఠంలో సోమావతి అమావాస్య వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి వైదిక పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి మహిళలందరూ డ్రెస్ కోడ్ తో వచ్చారు చాలామంది మహిళలతో సోమవతి అమాస వేడుకలు జ్యోతులు విద్యాపీఠం నందు జరగడం గమనార్హమని తెలిపారు. సంగారెడ్డి పట్టణమే కాకుండా చుట్టుపక్కల ఉన్న గ్రామాల మహిళలు కూడా ఈ యొక్క కార్యక్రమానికి హాజరయ్యారు. సుమోతి అమావాస్య దినం కానుండడంతో ఉదయం ఆరు గంటల నుండి మహిళలందరూ చేరుకొని పూజ కార్యక్రమాలు జరిపించారు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షురాలు అమేటి మాలతి, కార్యదర్శి పిల్లింతల పద్మజ, కోశాధికారి ఆమేటి రాని పాల్గొన్నారు.



# ప్రాజెక్టులోకి భారీగా పెరిగిన వరద నీరు






అగ్రనేత న్యూస్ పుల్కల్: ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టుకు గత నాలుగు రోజుల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు గత నెల రోజుల క్రితం ప్రాజెక్టులో 14 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండేది కానీ నాలుగు రోజుల్లో అట్టి ప్రాజెక్టులోకి 19 టీఎంసీల నీరు వచ్చి చేరడంతో అటు ప్రాజెక్టు అధికారులు ఇటు రైతులు తీవ్ర అర్షయం వ్యక్తం చేస్తున్నారు ఇంకా నాలుగు రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే ప్రాజెక్టు నిండుకుండలా నిండుతుందని అధికారులు తెలిపారు సోమవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో22036 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుంది అలాగే ప్రాజెక్టు నుండి అవుట్ ఫ్లో401 క్యూసెక్కుల నీరు దిగాకు వెళ్తుంది అని ప్రాజెక్టు అధికారులు తెలిపారు ఈరోజు వరకు ప్రాజెక్టులో నీటి పూర్తి సామర్థ్యం18.903 టీఎంసీల నీరు నిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు ఇలాగే మరో నాలుగు రోజులు వర్షాలు కురిస్తే ప్రాజెక్టు పూర్తి స్థానార్థం 30 టీఎంసీలు నిండే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు దీంతో దిగివనున్న రైతులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు

# బుంగలు పడిన చెరువులకు, తెగిపోయిన రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : మెదక్ జిల్లా హవెలి ఘనపూర్ మండలంలోని మూతాయీ కోట, లింసాంపల్లి లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వర్షంతో కొట్టుకుపోయిన రోడ్లను, తెగిపోయిన



చెరువులను ,చెరువుకు పడిన బుంగలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తాండాలకు వెళ్లే రహదారులు భారీ వర్షాన్ని కొట్టుకపోవడం వల్ల ప్రజల రవాణా వ్యవస్థ దెబ్బ తినకుండా, చెరువుకు పడిన బుంగలను కూడా తాత్కాలిక మరమ్మత్తులు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హవేలీ



ఘనపూర్ తహసిల్దార్ నవీన్, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇరిగేషన్ అధికారులు సిబ్బంది తరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల కారణంగా ప్రజలను అప్రమత్తం చేయాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: సోమవారం మెదక్ మండలం లోని తిమ్మనగర్, రాయిన్ పల్లి,మల్క పూర్ గ్రామాల్లో, హవేలు ఘనపూర్ మండల కేంద్రంలో వర్షం కారణంగా ధ్వంసం అయన రోడ్డు, పంటలు, కాలువలు, చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు జిల్లా యంత్రాంగం సహాయక చర్యలో నిమగ్నమై ఉన్నదని అన్నారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సంఘటనలు జరిగిన తర్వాత మేల్కొనకంటే ముందే ఆ సమస్యను గుర్తించినట్లయితే తద్వారా పరిష్కారం సులభతరం అవుతుందని చెప్పారు. జిల్లాలో 396 చెరువులు పూర్తిగా నీటితో నిండిపోయినవని ఏ సమయంలోనైనా బ్రీచ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు జిల్లాలో చెరువులు మండలాల వారీగా లిస్ట్ తయారుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం అందజేయాలని అటువంటి లిస్టును మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ లకు అందజేయడం



జరుగుతుందని, తద్వారా చర్యలు తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ అధికారి లక్ష్మణ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సింగూరు ఎడమ కాలువకు గండి నష్టపోయిన రైతులు

అగ్రనేత న్యూస్ పుల్కల్: ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూరు ప్రాజెక్టు అట్టి ప్రాజెక్టులోకి గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది దీంతో సింగూరు ఎడమ కాలువ ద్వారా వచ్చిన పిల్ల కాలువ గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అట్టి పిల్ల కాలువలోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది దీంతో



కాలువ నుండి నీరు ఎక్కువ కావడంతో పుల్కల్ మండల పరిధిలోని ఇసోజిపేట గ్రామ శివారులో అట్టి కాల్వకు పగిలిపోవడంతో మట్టి నీరు వ్యవసాయ పొలాల్లోకి వెళ్లడంతో ఇటీవల నాట్లు వేసిన రైతుల పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. తాము వేల రూపాయలు పెట్టి తమ పంటలను సాగు చేసినప్పటికీ ఒక్కసారిగా కట్ట పగిలిపోవడంతో అట్టి నీరంతా తమ పంట పొలాల్లో నుంచి ప్రవహించడంతో తమ పంట పొలాలు పూర్తిగా నీట మునిగిపోయాయి ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నా పుటికి ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి ఇప్పటివరకు స్పందించిన పాపా నా పోలేదని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గత సంవత్సరం కూడా ఇదే కాలువ కు గండి పడితే అప్పటి ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ వెంబడే స్పందించి నేరుగా ఆయన అక్కడికి వచ్చి జెసిబిల సహాయంతో అట్టి గడ్డిని పూడ్చివేశారు. ఆయన పూడ్చినా గండి ఇప్పటికీ



చెక్కుచెదరలేదని గ్రామస్తులు అంటున్నారు .కావున ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతుల పట్ల ఏమాత్రం శ్రద్ధ వహించకపోవడం ఎంతవరకు సమంజసం అని అదేవిధంగా తెగిన కెనాల్ వివరాలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మరియు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారు తెగిన ప్రాంతానికి వెళ్లి అధికారతో కలిసి సమన్వయం చేసుకొని పంట నష్టం జరగకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి గండిని పూడ్చి వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని వారు ఓ ప్రకటన విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో ఈ. ఈ . భీమ్. డి .ఈ విక్రమ్ ఏ .ఈ మహేష్ మరియు డిప్యూటీ తాసిల్దార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వినాయక నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్.




సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా వినాయక నవరాత్రి వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్పి రూపేష్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మధురి పాల్గొనడం జరిగినది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు 17న నిమజ్జన కార్యక్రమాలను వర్గాలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. 16వ తేదీన మిలాద్ ఉన్ నబి, ముస్లింలకు ఉన్నందున ఇరువర్గాల వారు శాంతియుతంగా వినాయక చవితి నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఎవరైనా అసౌకర్యాలకు కల్పిస్తే వారికి కఠిన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. పట్టణాలలో గాని పల్లెలలో గాని పోలీసులు నిబంధన మేరకు నడుచుకోవాలని ఆమె తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. రెండు పండుగలు ఒకే ఒకసారి రావడం మూలంగా ఇలాంటి ఆ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రూపేష్ తనకు కలెక్టర్ చంద్రశేఖర్ మాధురి పాల్గొన్నారు.

# భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.



**గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.**

అప్లికేషన్ నమోదు చేయుటకు వాడవలసిన లింక్
https://policeportal.tspolice.gov.in/index.html
జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి .

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి. మాట్లాడుతూ పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు గణేష్ మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి నిమిత్తం క్రింది లింకు ద్వారా సంప్రదించగలరు. %ట్ట్రజూం://జూశీశ్రీఱఎవజూశీతీ-ఖశ్రీ.ంజూశీశ్రీఱఎవ.స్త్రశీజ.ఱఅ/ఱఅసవఞ.ష్ట్రఎ% ఆన్లైన్లో ఫారమ్‌ను పూరించిన తర్వాత దరఖాస్తుదారుడు అప్లికేషన్ ఫారమ్‌తో పాటు కంప్యూటర్‌లో రూపొందించిన అక్నాలెడ్జ్‌మెంట్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలి. గణేష్ మండపాలను ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

వినాయక మండపాల ఏర్పాటుకు పోలీస్ వారి సూచనలు

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా ఉండే తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులలోను డిజేను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా తగు ఏర్పాట్లు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా %ణూూ×ూ% 100 కి కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 57888 సమాచారం అందించాలని సూచించారు. ఈ పండుగను అందరము శాంతి యుతంగా నిర్వహించుకోవాలని కోరారు.

# భారీ వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేయండి జగ్గారెడ్డి



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి మాణిక్యం : భారీ వర్షాలు కురుస్తున్నందున సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కార్యకర్తలకు సూచించారు. సంగారెడ్డి జిల్లా కంది మండలంలో సోమవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు ఎక్కడైనా పంటలు నష్టం జరిగితే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. భారీ వర్షాల మూలంగా వాగులు చెర్లు అన్ని పొంగిపొండడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలు కూడా వివిధ ప్రాంతాలకు వెళ్లకుండా ఎవరి ఊర్లో అక్కడ ఉండాలని ఆయన తెలిపారు. దూర ప్రాంతాలకు పోయేవారు అన్ని పోకుండా చూసుకోవాలని తెలిపారు ఇలా భారీ వర్షాలు పడడం వల్ల అందరికీ ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి అందరూ చూసుకొని వర్షాలకు పిల్లలు గాని వాగులలో పుట్టుకపోతుంటారు కనీసం ఇంటికి వచ్చేవరకు చెప్పకుండా వెళ్లకూడదని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co